www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

నిపుణ I పోటీపరీక్షల ప్రత్యేకం

కరెంట్ అఫైర్స్

# నిపుణ

సోమవారం 23 అక్టోబర్ 2023

నమస్తే తెలంగాణ
Telangana Today

# పోటీ ఏదైనా.. గెలుపే లక్ష్యంగా

## ఆసియా క్రీడలు-2023



### నిన్నటి తరువాయి

**మిక్స్‌డ్ స్క్వాష్ :** ఈసారి తొలిసారిగా ప్రవేశపెట్టిన స్క్వాష్‌లో మిక్స్‌డ్ టీమ్ విభాగంలో దీపిక పల్లికల్ హరిందర్ సింగ్ ద్వయం మలేషియాను చిత్తు చేసి స్వర్ణాన్ని కైవసం చేసుకుంది.

**హాకీ :** 2018 ఆసియా క్రీడల్లో కాంస్యం సాధించిన భారత జట్టు తొమ్మిదేళ్ల విరామం అనంతరం భారత పురుషుల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలో డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్‌ను 5-1 తేడాతో ఓడించి నాలుగోసారి స్వర్ణాన్ని సాధించింది. భారత్ జట్టు గతంలో 1966, 1998 (బ్యాంకాక్) 2014 (ఇంచియాన్)లో స్వర్ణం సాధించింది. హర్మన్ ప్రీత్ సింగ్ అత్యధిక గోల్స్(13) చేసిన భారత ఆటగాడిగా టోర్నీలో నిలిచాడు

**మోస్ట్ వ్యాల్యుబుల్ ప్లేయర్:** ప్రతి ఆసియా క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల్లో ఒకరికి మోస్ట్ వ్యాల్యుబుల్ ప్లేయర్ పురస్కారం అందజేస్తారు. 1998 బ్యాంకాక్ ఆసియా క్రీడల్లో తొలిసారిగా ప్రవేశ పెట్టారు. గత ఆరు ఆసియా క్రీడల్లో ఒక్కరిని మాత్రమే ఈ పురస్కారం కోసం ఎంపిక చేస్తుండగా ఈసారి ఇద్దరు చైనా స్విమ్మర్లు జాంగ్ యుఫే, కిన్ హైయాంగ్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు

- మొత్తం 45 దేశాల నుంచి 40 క్రీడాంశాల్లో 12,407 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.
- హాంగ్జౌ ఆసియా క్రీడల్లో 13 కొత్త ప్రపంచ రికార్డులు, 26 ఆసియా రికార్డులు, 97 ఆసియా క్రీడల రికార్డులు నమోదైనాయి.
- చైనా పతకాల పట్టికలో 201 స్వర్ణాలతో అగ్రస్థానంతో పాటు తొలిసారిగా స్వర్ణాల్లో డబుల్ సెంచరీ నమోదు చేసినది.
- చైనా వరుసగా 11వసారి పతకాల పట్టికలో అగ్ర స్థానంలో నిలిచింది.
- ఇండియా పతకాల పట్టికలో నాలుగో స్థానం (2018లో 16 స్వర్ణాలు, 23 రజతాలు, 31 కాంస్యాలు మొత్తం 70 పతకాలతో 8వ స్థానం)లో నిలిచింది.
- ఆసియా క్రీడల్లో 45 దేశాలు పాల్గొన్నాయి. 41 దేశాలు ఏదో ఒక పతకం సాధించాయి.
- ఒక్క పతకం కూడా నెగ్గని దేశాలు భూటాన్, మాల్దీవులు, యెమెన్, ఈస్ట్ తైమూర్.
- 27 దేశాలు స్వర్ణాలు సాధించాయి.
- 34 దేశాలు రజతాలు సాధించాయి.
- మొదటిసారి బ్రూనై, ఒమన్ దేశాలు రజతాలు సాధించాయి.

**నిఖత్:** రెండుసార్లు ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్ కాంస్యానికి పరిమితం కావడం క్రీడాభిమానులకు నిరాశ కలిగించింది.

**పీవీ సింధు:** 2014 (ఇంచియాన్)లో కాంస్యం, 2018 (జకార్తా)లో రజతంతో మెరిసిన సింధు ఈసారి నిరాశపరిచింది.

- రెజ్లర్ విభాగంలో 2018లో ఆసియా క్రీడల్లో పసిడి సాధించిన భజరంగ్ పూనియా ఈసారి పతకం లేకుండా వెనుదిరిగాడు.
- స్విమ్మింగ్ విభాగంలో ఒక పతకం లేకుండా వెనుదిరిగారు.
- స్వర్ణమే ధ్యేయమని బరిలోకి దిగిన చెస్ క్రీడాకారులు రజతంతో తృప్తి చెందాల్సి వచ్చింది.
- ట్రాఫ్ షూటింగ్‌లో కైనాన్ చినాయ్ స్వర్ణం, కాంస్య పతకాలతో ప్రతిభ చాటాడు.

**ఆసియా క్రీడలు - భారత్**

- ఒకే ఆసియా క్రీడల్లో 100 పతకాలు సాధించిన నాలుగో దేశంగా భారత్ గుర్తింపు పొందింది. చైనా, జపాన్, దక్షిణ కొరియా ఈ జాబితాలో ఉన్నాయి.
- భారత్ నుంచి 39 క్రీడల్లో 655 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.
- భారత్ 10 క్రీడల్లో 28 స్వర్ణాలు సాధించింది.
- భారతదేశం షూటింగ్‌లో 7, అథ్లెటిక్స్‌లో 6, ఆర్చరీలో 5, స్క్వాష్‌లో 2, క్రికెట్‌లో 2, కబడ్డీలో 2, బ్యాడ్మింటన్‌లో 1, టెన్నిస్‌లో 1, ఈక్వెస్ట్రియన్‌లో 1, ఫీల్డ్ హాకీలో 1 మొత్తం 28 స్వర్ణాలు సాధించింది.
- భారత్ ఏదో ఒక పతకం 22 క్రీడల్లో సాధించింది.
- ఓవరాల్‌గా భారత్ సాధించిన పతకాల్లో పురుషుల విభాగంలో 52, మహిళల విభాగంలో 46, మిక్స్‌డ్ ఈవెంట్స్ విభాగంలో 9 లభించాయి.

**ఆసియాక్రీడలు-తెలంగాణ**

- స్వర్ణం సాధించిన పురుషుల క్రికెట్ జట్టులో హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ సభ్యుడిగా ఉన్నాడు.
- మన రాష్ట్ర యువ షూటర్ ఇషాసింగ్ స్వర్ణంతో సహా మూడు రజతాలతో మెరవగా, బాక్సింగ్‌లో నిఖత్ జరీన్ కాంస్యం సాధించింది.

**ముగింపు వేడుకలు**

- హాంగ్జౌ ఒలింపిక్ క్రీడా స్టేడియంలోనే జరిగాయి.
- ఈ వేడుకల్లో భారత పతాకధారిగా పురుషుల హాకీ జట్టు గోల్ కీపర్ పీఆర్ శ్రీజేష్ వ్యవహరించాడు.
- చైనా ప్రధాని లి క్వియాంగ్ సమక్షంలో ఆసియా క్రీడలు ముగిసినట్లు ఆసియా ఒలింపిక్ మండలి (ఓసీఏ) తాత్కాలిక అధ్యక్షుడు రణధీర్ సింగ్ ప్రకటించారు.
- సంప్రదాయం ప్రకారం మొట్టమొదటి ఆసియా క్రీడల జ్యోతి, పతాకం, ఓసీఏ జెండాను 2026 క్రీడలకు ఆతిథ్యమిచ్చే నాగోయ్ ఇచి (జపాన్) గవర్నర్ అందుకున్నారు.

**ఆసియా క్రీడల్లో భారత్ సాధించిన పతకాలు**

| క్రీడ | స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం |
|---|---|---|---|---|
| 1. షూటింగ్ | 7 | 9 | 6 | 22 |
| 2. అథ్లెటిక్స్ | 6 | 14 | 9 | 29 |
| 3. ఆర్చరీ | 5 | 2 | 2 | 9 |
| 4. స్క్వాష్ | 2 | 1 | 2 | 5 |
| 5. క్రికెట్ | 2 | 0 | 0 | 2 |
| 6. కబడ్డీ | 2 | 0 | 0 | 2 |
| 7. బ్యాడ్మింటన్ | 1 | 1 | 1 | 3 |
| 8. టెన్నిస్ | 1 | 1 | 0 | 2 |
| 9. ఈక్వెస్ట్రియన్ | 1 | 0 | 1 | 2 |
| 10. ఫీల్డ్ హాకీ | 1 | 0 | 1 | 2 |
| 11. రోయింగ్ | 0 | 2 | 3 | 5 |
| 12. చెస్ | 0 | 2 | 0 | 2 |
| 13. రెజ్లింగ్ | 0 | 1 | 5 | 6 |
| 14. బాక్సింగ్ | 0 | 1 | 4 | 5 |
| 15. సెయిలింగ్ | 0 | 1 | 2 | 3 |
| 16. బ్రిడ్జ్ | 0 | 1 | 0 | 1 |
| 17. గోల్ఫ్ | 0 | 1 | 0 | 1 |
| 18. వూషు | 0 | 1 | 0 | 1 |
| 19. రోలర్ స్పోర్ట్స్ | 0 | 0 | 2 | 2 |
| 20. కనోయింగ్ | 0 | 0 | 1 | 1 |
| 21. సెపక్ తక్రా | 0 | 0 | 1 | 1 |
| 22. టేబుల్ టెన్నిస్ | 0 | 0 | 1 | 1 |

**అగసర నందిని:** తెలంగాణకు చెందిన ఎస్సీ గురుకుల విద్యార్థిని అగసర నందిని హెప్టాథ్లాన్‌లో కాంస్యం సాధించింది. హెప్టాథ్లాన్‌లో భాగంగా 100మీ. హర్డిల్స్, హైజంప్, షాట్‌పుట్, 200 మీ.పరుగు, లాంగ్‌జంప్, జావెలిన్ త్రో, 800 మీ. పరుగు నిర్వహించారు.



**అనంతారపు కృష్ణయ్య,**
**డైరెక్టర్,**
**శ్రీసాయి కోచింగ్ సెంటర్,**
**కోదాడ,**
9948750605



## ప్రాక్టీస్ బిట్స్

**గ్రూప్స్ ప్రత్యేకం**

**పాలిటీ**

**1. విధాన సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్లను 14 రోజుల ముందస్తు నోటీసుతో ఎవరు తొలగించగలరు?**
1) పార్లమెంటు
2) విధానసభ సభ్యులు
3) ముఖ్యమంత్రి సలహా మేరకు గవర్నర్
4) కేంద్ర ఎన్నికల సంఘం

**2. రాష్ట్ర విధానసభకు జరిగిన ఎన్నికల అనంతరం మొత్తం స్థానాల్లో సగం కంటే ఎక్కువ స్థానాలు గెలుపొందిన రాజకీయ పార్టీ నాయకుడిని ముఖ్యమంత్రిగా, ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను ఎవరు నియమిస్తారు?**
1) గవర్నర్ 2) రాష్ట్రపతి
3) శాసనసభ స్పీకర్ 4) పార్లమెంటు

**3. రాష్ట్ర విధానసభకు జరిగిన ఎన్నికల అనంతరం ఏ ఒక్క రాజకీయ పార్టీకి సగాని కంటే ఎక్కువ స్థానాలు లభించని పక్షంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ రాజకీయ పార్టీలు కలిసి ఏర్పాటు చేసే ప్రభుత్వాన్ని ఏమంటారు?**
1) సంయుక్త ప్రభుత్వం
2) మిశ్రమ ప్రభుత్వం
3) సంకీర్ణ ప్రభుత్వం
4) హంగ్ ప్రభుత్వం

**4. సభాధ్యక్షుడి అనుమతి లేకుండా చట్టసభల సభ్యులు వరుసగా ఎన్ని రోజులు సమావేశాలకు గైర్హాజరైతే పదవిని కోల్పోతారు?**
1) 30 రోజులు 2) 60 రోజులు
3) 90 రోజులు 4) 120 రోజులు

**5. కింది వాటిలో ముఖ్యమంత్రి అధికార విధుల్లో లేని దాన్ని గుర్తించండి.**
1) రాష్ట్ర కేబినెకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు
2) గవర్నర్‌కు, మంత్రి మండలికి మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తారు
3) శాసనసభకు నాయకుడిగా వ్యవహరిస్తారు
4) రాష్ట్రాధినేతగా వ్యవహరిస్తారు

**6. కింది వాటిలో సరికాని దాన్ని గుర్తించండి.**
1) ముఖ్యమంత్రి నాయకత్వంలోని రాష్ట్ర మంత్రి మండలి వ్యక్తిగతంగా గవర్నర్‌కు బాధ్యత వహించాలి
2) ముఖ్యమంత్రి నాయకత్వంలోని రాష్ట్ర మంత్రి మండలి సమష్టిగా విధానసభకు బాధ్యత వహించాలి
3) ముఖ్యమంత్రి తన రాజీనామాను ప్రధానమంత్రికి సమర్పించాలి
4) ముఖ్యమంత్రి మరణించినా, రాజీనామా చేసినా మొత్తం మంత్రి మండలి రద్దు అవుతుంది

**7. పంచాయతీ రాజ్ కు రాజ్యాంగ భద్రతను కల్పించిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఎప్పటి నుంచి అమలులోకి వచ్చింది?**
1) 1993 ఏప్రిల్ 1
2) 1992 ఏప్రిల్ 24
3) 1993 జూన్ 1 4) 1993 అక్టోబర్ 2

**8. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం మనదేశంలో ఎప్పుడు నిర్వహిస్తున్నారు?**
1) అక్టోబర్ 2 2) ఏప్రిల్ 14
3) ఏప్రిల్ 24 4) జూన్ 1

**9. గ్రామ పంచాయతీల ఏర్పాటును నిర్దేశిస్తున్న ఆర్టికల్ ఏది?**
1) ఆర్టికల్ 40 2) ఆర్టికల్ 41
3) ఆర్టికల్ 42 4) ఆర్టికల్ 43

**10. స్థానిక సంస్థల ప్రాధాన్యాన్ని గుర్తించండి.**
1) ప్రజల్లో రాజకీయ చైతన్యం
2) పరిపాలనా వికేంద్రీకరణ
3) ప్రజాస్వామ్యం బలోపేతం
4) పైవన్నీ

**11. గ్రామసభలో సభ్యులుగా ఎవరుంటారు?**
1) గ్రామంలోని మొత్తం జనాభా
2) సర్పంచ్, ఉపసర్పంచ్
3) గ్రామ పంచాయతీలో గల ఓటర్లు
4) గ్రామ పంచాయతీలో గల వార్డు సభ్యులందరూ

**12. గ్రామ సభ, గ్రామ పంచాయతీ సమావేశాలకు అధ్యక్షుడిగా ఎవరుంటారు?**
1) గ్రామంలోని సీనియర్ సిటిజన్
2) గ్రామ పంచాయతీ సర్పంచ్
3) జిల్లా పంచాయతీ అధికారి
4) డివిజనల్ పంచాయతీ అధికారి

**13. గ్రామ సభ అధికారాల్లో లేనిది ఏది?**
1) గ్రామ పంచాయతీ పనులను పర్యవేక్షిస్తుంది
2) గ్రామస్థాయిలో శాసనసభలాగా వ్యవహరిస్తుంది
3) ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక
4) పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితా రూపకల్పన

**14. 73వ సవరణ చట్టం (1992) ప్రకారం సర్పంచ్ గ్రామ సభ సమావేశాలను తప్పనిసరిగా సంవత్సరానికి ఎన్నిసార్లు నిర్వహించాలి?**
1) 2 2) 3 3) 4 4) 6

**15. ప్రస్తుతం మన రాష్ట్రంలో గ్రామసభ సమావేశాలను సంవత్సరానికి నాలుగుసార్లు నిర్వహిస్తున్నారు. వీటిలో లేని తేదీని గుర్తించండి.**
1) ఏప్రిల్ 14 2) అక్టోబర్ 3
3) జనవరి 2 4) డిసెంబర్ 3

**16. మూడంచెల పంచాయతీరాజ్ విధానంలో గ్రామ పంచాయతీ అధ్యక్ష ఎన్నిక విధానం ఏది?**
1) ప్రత్యక్షం 2) పరోక్షం
3) 1 లేదా 2 4) ఏదీకాదు

**17. మన రాష్ట్రంలో గ్రామపంచాయతీ అధ్యక్షుడి ఎన్నిక విధానం?**
1) ప్రత్యక్షం 2) పరోక్షం
3) 1 లేదా 2 4) ఏదీకాదు

**18. 73వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) ప్రకారం, ఆర్టికల్ 243 (డి) ప్రకారం పంచాయతీరాజ్‌లోని అన్ని స్థాయిల్లోనూ మహిళలకు ఎంతశాతం సీట్లు రిజర్వ్ చేయాలి?**
1) 1/4 2) 2/3
3) 1/3 4) 1/2

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 1 | 3. 3 | 4. 2 |
| 5. 4 | 6. 3 | 7. 2 | 8. 3 |
| 9. 1 | 10. 4 | 11. 3 | 12. 2 |
| 13. 4 | 14. 1 | 15. 4 | 16. 3 |
| 17. 1 | 18. 3 | | |